
# మంత్రివెడలె

**చిలుకూరి దేవపుత్ర**



"నిప్పులు మింగటం ఎవరూ చూసి ఉండరు... నువ్వు చూసేవురా? మరి నువ్వో..."అంటూ సీరియస్‌గా మొహం పెట్టి అడిగేడు రాజేష్‌గాడు - నన్నూ, నా పక్కనున్న చలపతిగాడినీ.

రాజేష్‌గాడి ప్రత్యేకతేమిటంటే: ఎంత చెత్త విషయాన్నయినా సరే, ఆసక్తి కలిగించేట్టు చెప్పగలగటం - వాళ్ల ఆఫీసు బిల్లబంట్రోతు విషయం మొదలుకునీ అమెరికా ప్రెసిడెంటు బిల్‌క్లింటన్ వరకూ ఎదుటి మనిషి ఉత్కంఠతో వినేట్టు చెప్పగల చతురుడువాడు. రెవిన్యూడిపార్టుమెంటులో కాకుండా: వాడు ఏ సినిమ్మా డెరెక్టరుగానో, ఆక్టరుగానో చేరివుంటే తెలుగుకి 'ఆస్కారు' వచ్చే అవకాశం ఎప్పుడో దక్కి ఉండేదని నాకు గట్టి నమ్మకం!

అప్పటికి అర్ధరాత్రి మీరుతున్నా, నిద్రతాలూకు బొంగురుతనం వాడిగొంతులో లేదు. రైల్వే సెకెండుక్లాసు వెయిటింగ్‌రూమ్‌లో వాడి గొంతు ప్రతిధ్వనిస్తోంది.

వాడి ప్రశ్నకు సమాధానంగా -'నిప్పులు మింగటం' చూడలేదంటూ బుద్ధిగా తలలూపాము.

సిగరెట్టు వెలిగించుకుని, పొగని విలాసంగా గాల్లోకి ఊదేడు రాజేష్‌గాడు. మాతో పాటూ తిరుపతి రైలెక్కాల్సిన ప్రయాణీకులు- రైలు ఒకటిన్నరగంటలు ఆలస్యంగా వస్తుందని తెలియటంతో దిక్కుతోచక ప్లాట్‌ఫాం మీద అటూ ఇటూ తిరుగుతున్నారు.

" చూసి ఉండర్రా! అయితే నేను చూసేను - అవునూ! మా ఆఫీసరు ఖచ్చితంగా ముప్పూట అన్నానికి బదులూ నిప్పులే మింగుతుంటాడురా! నిజంరా! అందుకే -మాట్లాడితే అగ్గికురిపిస్తాడు, చూస్తే నిప్పులు చెరుగుతాడు. నడిస్తే నిప్పుల మీద నడకలా బిరబిరా నడుస్తాడు. ఇక కూచున్నాడా? నిప్పులు పొదిగిన కుర్చీలో కూచున్నట్టే అసహనంగా కదులుతూ ఉంటాడు. ఇక అతగాడి మొహం ఉంటుంది చూసేవూ? అట్లపెనం ఎలా ఉంటుందీ? అలా నల్లగా కమిలిపోయి ఉంటుంది. అతను త్రేతాయుగంలో పుట్టుంటే వాల్మీకి రావణాసురుడిని కీర్తిమంతుణ్ణి చేసేలా రామాయణాన్ని రాసి ఉండును. ద్వాపరయుగంలో పుట్టుంటేన్నా కంస కీచకాదుల్ని సద్గుణసంపన్నులుగా చిత్రించి ఉండేవాడు, వ్యాసమహర్షి. ఏం చేద్దాం ఈ కిరాతకుడు కలియుగంలో పుట్టీ, ఏ రైటరుకీ దొరక్కుండా మా డిపార్టుమెంటులో ఎమ్మార్వోగా అనామకంగా బతికేస్తున్నాడు..." అంటూ వాడు ఇంకా చెబుతోన్నట్టే-

"అయితే మరింకేంరా! నువ్వే కలియుగ వాల్మీకో, వ్యాసుడో అయిపోరాదూ!" సజెస్ట్ చేసేను, నవ్వుతూ- ఈడ్చి తన మొహమ్మీద కరాటే దెబ్బ కొట్టిన వాడినయినా నవ్వుతూ క్షమించేయగలడేమో వాడు; అయితే వాడు ఏదన్నా సీరియస్‌గా చెబుతున్నప్పుడు మాటలకి అంతరాయాన్ని కల్గిస్తే మాత్రం క్షమించడు! అయినా వాడిప్పుడు నన్నేం అనలేడు-ప్రస్తుతం తిరువతి వెంకన్న కొండకు కలిసి వెళుతున్నా...కాబట్టి మా వాళ్ళకి ఐదురోజుల తర్వాత 'అయిదోదినం' చేసుకునే పని తప్పింది.

" అది సరేగానొరే!...నా అనుమానం ఏమిటంటే మా ఆఫీసర్ని ఆ బ్రహ్మదేవుడు మనల్ని సృష్టించినట్టు యధాలాపంగా సృష్టించి ఉండడ్రా! సరస్వతీదేవితో బాగా తగూ పడినప్పుడు సృష్టించి ఉంటాడు. అందుకే ఆ మొహంలో ఆ నలుపూ, ఆ విసుగూనూ.

"మరి అట్లాంటి వాడితో ఎట్లా వేగుతున్నా...?" అంటూ చలపతిగాడు అడుగుతూన్నట్టే...

"అడ్డురాకొరే చలపతిగా! నీ పీకపిసికేసి వెంటనే రైలెక్కి పోగల్ను!" అంటూ సీరియస్‌గానే చలపతి వేపు సిగరెట్టు పెట్టెనీ, అగ్గిపెట్టెనీ నెట్టాడు. "తాగి ఛావు- అడ్డు ప్రశ్న లేయకు!' అన్న లెవల్లో.

"అట్లాంటి మా ఆఫీసరు దగ్గర పని చేయడమన్నది మాటలుగాదు-కత్తి మీద సామే!" అంటూ ప్రొలోగ్ ముగించీ అసలు కథలోకి ఎంటరవడానికన్నట్టు సిగరెట్టును గట్టిగా పీల్చి ఫోర్సుగా పొగని గాల్లోకి ఊది, మళ్ళీ చెప్పడం మొదలుపెట్టేడు రాజేష్‌గాడు.

" ఆవేళ మంత్రిగారు వస్తున్నార్రా! కొత్తగా కట్టిన ఆస్పత్రి భవనాన్ని ప్రారంభించేందుకు! అసలే హడావిడి బతుకులు మావి...ఇక మంత్రిగారొస్తున్నారంటే ఇంకెంత హడావిడీ ఉంటుందో చెప్పూ...అందులోనూ దుర్వాసుడికి బ్రదరయిన మా ఆఫీసరుతో ఇంకెలా ఉంటుందో ఊహించుకోండీ...ఆ ఉదయం నుంచీ నా వంట్లో వణుకు, కాళ్ళల్లో వణుకు, ఇక వెన్నులోనూ వణుకే. మొత్తం మీద నిలువెల్లా వణుకు ప్రారంభమయింది. మంత్రిగారు వస్తున్నందుకు కాదూ...ఆ వస్తున్న మంత్రిగారికేమాత్రం లోపం జరిగినా ఎన్ని ఈటెల్లాంటి మాటలు, ఎన్ని చూపులతూపులు నా గుండెల్లో దిగుతాయోననే భయంవల్ల!

మా ఆవిడ ప్రేమతో టిఫెన్ చేయమని అరడజను దోశలు పెట్టింది...మామూలు రోజుల్లో అయితే డజను లాగించేవాడిని. అప్పుడు అరడజను కాదు కదా అరదోశకూడా గొంతులోకి కూరుకుని, మరీ బయల్దేరాను.

తీరా ఇంటి బయటికి వచ్చి నా 'ఒల్డు హార్సు' అదేరా! నా స్పార్క్ మోపెడ్‌ని స్టార్ట్ చేయబోతే; ఊహూఁ స్టార్ట్ కాదే! 'తానెక్కిన గుర్రాన్ని గ్రక్కున విడవమన్నాడు సుమతీశతకకారుడు! అయితే నేనెవర్ని? విక్రమార్కుడి అంశలో పుట్టిన వాడిని కదూ...దాన్ని వదల దలుచుకోలేదు. కళ్ళుమూసుకుని మా ఆఫీసరు అట్లపెనం మొహాన్ని నావెుదడు ఫలకంపై ఒసారి ప్రొజెక్టు చేసుకున్నాను. నాలో రక్తప్రసరణ పెరిగింది. స్టార్టర్ని చాచి తన్నాను అంతే-స్టార్టయింది. ఇక అది ట్రావెలర్స్ బంగళా చేరే వరకూ ఆగితే ఒట్టు!

మంత్రిగారి సపరివారం కోసం తయారు చేస్తున్న వంటకాలు ఘుమఘుమలు నా ముక్కుపుటాల్ని తాకి నోరూరిస్తున్నాయి. తలార్లూ, వెట్లూ, కాంపౌండులో షామియానాలూ, కుర్చీలూ వేయడంలో నిమగ్నమై ఉన్నారు.

బంగళాలోంచి మా ఆఫీసరు గొంతు వినిపిస్తోంది. కిటికీలోంచి గదిలోకి తొంగి చూసి స్థాణువు అయిపోయేను.

నిప్పులమీద నడున్నా "మయసభ" సీను ఏకపాత్రాభినయం చేస్తున్న దుర్యోధనుడిలా అటూ, ఇటూ గట్టిగానే గొణుగుతూ పచార్లు చేస్తున్నాడు మా ఆఫీసరు.

"...ఒక్కడు లేడు...స్టాఫంతా ఏమయ్యిందో తెలీదు...ఈ ఈ సూపర్నెంటుగాడొకడు మొప్పి ముండాకొడుకు...ఆఫీసంతా వాడి అజమాయిషీలో ఉందని పెద్ద ఫోజు...యూజ్‌లెస్ ఫెలో...స్టాఫుతో పనిచేయించడం రాని దద్దమ్మ! ఈ ఆర్రై(రెవిన్యూ ఇన్‌స్పెక్టరు) గాడొకడు ఉడతలు పట్టే మొహం వీడూను! షర్టును నీటుగా ఇన్సర్ట్ చేసీ, కాళ్ళకి బూట్లూ, కళ్ళకి గాగుల్సూ పెట్టి పిట్టల దొరలా ఉంటాడు. డబ్బులు ఎక్కడ దండుదామా- ఏపార్టీతో ఎంత మొత్తం గుంజేద్దామా- ఏడీలరు దగ్గర ఎంత వసూలు చేద్దామా అనే చూస్తూ ఉంటాడు! అరే- మంత్రిగారొస్తున్నారు ఇంక రెండు గంటల్లో - జాగ్రత్తగా సౌకర్యాలూ అవీ చూద్దాం అన్న జ్ఞానం లేదు. ఈ ప్రోటోకాల్ డ్యూటీ అంటే ఏమనుకున్నాడో! పీకలకు వస్తాయి. మర్యాదల్లో ఏమాత్రం లోపాలు జరిగాయా, ఇక్కడినుంచి కర్నాటక బోర్డరు మడకశిరకో, చిత్తూరు జిల్లా బార్డరు తనకల్లులో వేస్తారు! ఛూఛూ!!! ఈ పనే పనికిమాలిన పని- ఈ స్టాఫుతో వేగడం కంటే ఏ కాశీలోనో, బదరీనాథ్‌లోనో సన్యాసుల్లో కలవడం నయం..."

ఆ ఒక్క పనీ ఆయన చేసి ఉంటే మా ఆఫీసు స్టాఫంతా ఆంధ్రదేశంలో ఉన్న అన్ని గుళ్ళల్లోనూ ఆకుపూజలు చేయించి, కొబ్బరికాయలు కొట్టి వుండేవాళ్ళం. అట్లాంటివి ఎప్పుడు జరగవు కాబట్టే తెలుగువాళ్ళు పార్టీగా నిరీశ్వరావాదులు అవుతూంటారు. సో, అసలు విషయానికి వద్దాం...మా ఆఫీసరుగారు మయసభ సీనుని నిప్పుల మీద ఏకపాత్రాభినయం చేస్తున్నాడు. సరిగ్గా అప్పుడు కర్మకాలి తలారి ఓబులేసు దొడ్డిగుమ్మం తలుపు తీసుకుని లోపలికి వచ్చేడు.

సాలీడు వలలోకి పొరపాట్న వచ్చిన కీటకంలా కళ్ళు పెద్దవి చేసి నాలికి కొరుక్కుంటూ విధిలేక నడుముకు బిగించి ఉన్న టవల్ని తీసి తలకి గబగబ యాంత్రికంగా చుట్టేసుకున్నాడు.

సాలీడు చూసింది కీటకాన్ని...టకటకా అడుగులు వేస్తూ దగ్గరికెళ్ళింది. కీటకం కనుగుడ్లు వెళ్ళబెట్టి, బిత్తరి చూపులతో వినయంగా-'నన్ను నములుకు తింటావా? - ఒక్కో అవయవాన్నే ఉడబెరుక్కుతింటావా? లేదా ఒక్కసారి నన్ను అమాంతం గుటుక్కున మింగేస్తావా? నీ ఇష్టం నా కర్మకాలిపోయి ఇటొచ్చేను!' అన్నట్టు చేతులు కట్టుకుని అతి వినయంగా నిలబడిపోయింది కీటకం.

"ఇంతసేపూ ఎక్కడ చచ్చావుదా!" అంది సాలీడు గుడ్లురుముతూ.

ఈ ఆర్రై(రెవిన్యూ ఇన్‌స్పెక్టరు) గాడొకడు ఉడతలు పట్టే మొహం వీడూను! షర్టును నీటుగా ఇన్సర్ట్ చేసీ, కాళ్ళకి బూట్లూ, కళ్ళకి గాగుల్సూ పెట్టి పిట్టల దొరలా ఉంటాడు. డబ్బులు ఎక్కడ దండుదామా- ఏపార్టీతో ఎంత మొత్తం గుంజేద్దామా- ఏడీలరు దగ్గర ఎంత వసూలు చేద్దామా అనే చూస్తూ ఉంటాడు! అరే- మంత్రిగారొస్తున్నారు ఇంక రెండు గంటల్లో - జాగ్రత్తగా సౌకర్యాలూ అవీ చూద్దాం అన్న జ్ఞానం లేదు. ఈ ప్రోటోకాల్ డ్యూటీ అంటే ఏమనుకున్నాడో! పీకలకు వస్తాయి.

"నేనా దేవరా...బం..బంగ్లా ఎనకల రెడ్డితో మా...మాట్లాడ్తూ ఉంటిని దేవరా!" కీటకం గొంతు వణుకుతూ తడబడుతోంది.

సాలీడుకి అసలే బీ.పి....రక్తప్రసరణ హెచ్చింది.

"ఇంకా ఎక్కడున్నార్రా రెడ్లూ! రెడ్లనీ, కరణాల్నీ రామారావు గవర్నమెంటు 1983లోనే రద్దు చేసింది కదరా! ఇంకా రెడ్డంట రెడ్డి!" అసహనంతో సాలీడు మండిపడింది.

"రెడ్డంటే మునసబు రెడ్డి కాదు దేవరా! ఈ...ఈ బంగ్లా వాచ్‌మేన్ అం...అంజినరెడ్డి దేవరా!" అంది కీటకం.

"అఁ సర్లే- తాగడానికి మంచినీళ్ళురా పో!" అంటూ కేక పెట్టింది సాలీడు.

ఎంతకీ కదలదే కీటకం!

సాలీడు వలలో కాళ్ళు చిక్కుకు పోయాయేమో!

"ఇంక నిలబడి చచ్చావేం రా! నీళ్ళురా! తాగడానికి మంచి నీళ్ళురా! ఎక్కడ దొరికార్రా! నా ప్రాణానికి ఛీ ఛీ ఛీ ... ఈ మొప్పిముండాకొడుకులతో వేగలేక ఛస్తున్నా! పోరా! ముందు మంచినీళ్ళు తెచ్చి ఛావూ!" అంటూ రక్తప్రసరణ మరింత పెంచుకుని అరిచింది సాలీడు.

కీటకం బెరుకు బెరుకుగా చూస్తూ- భయభయంగా అడుగులేస్తూ నా పక్కనుంచి వెళ్ళిపోయింది. ఇక నేను సాలీడు వలలోకి అడుగుపెట్టేనా ఇక అంతే - వేయించిన వడియాన్ని నమిలినట్టు కరకరమని నమిలి మింగేయగలదు. అందుకే వెనక్కి తిరిగి 'బ్రతుకు జీవుడా' అని అడుగువేస్తున్నట్టే-

"ఎవరదీ- రాజేషా? ఏమయ్యా రాజేష్!" నా కర్ణభేరి పగిలిపోయేలా వెనుకనుంచీ ఉరుము!

'కలడందురు దీనుల ఎడ...కలడందురు పరమయోగి గణముల పాలన్...' అంటూ పోతన పద్యాన్ని నెమరేసుకుంటూ తిరిగాను. నేను దీనుడినీ, పరమయోగినీ అవునా, కాదా అని ఆలోచించలేదా క్షణంలో. ఉరుము వెనుకే సాలీడు ప్రత్యక్షం!

"గుడ్మాణింగ్ సార్!" అన్నాను అప్రయత్నంగా- నవ్వాలని ప్రయత్నించాను - అయితే నా పెదాలు కో ఆపరేట్ చేస్తేనా!

"ఆఁ ఏం గుడ్మార్నింగో- ఈ రోజు నాకు బేడ్ మార్నింగులా ఉంది! ఏమిటయ్యా ఇదీ? ఇదేం ఆఫీసనుకున్నావా? బంగళా అనుకున్నావా? నువ్వు ఇక్కడ చెయ్యాల్సింది ప్రొటోకాల్ డ్యూటీ అన్ని తెలుసా? ఇప్పుడు టైమెంతయిందనుకున్నావ్? ఎనిమిది గంటలు...ఇప్పుడొస్తే ఎలా? కొంచెమన్నా ఇంగితం ఉండాలయ్యా మనిషన్నాక! ఏదోలే ఈ ఆఫీసరు గాడొకడు పనికి మాలిన వెధవ- ఎప్పుడూ అరుస్తుంటాడు-వీడి మాటల్ని ఒక చెవితో విని మరొక చెవితో విడిచిపెట్టవచ్చులే అనుకున్నావు! అందుకే ఇప్పుడొచ్చేవు. మరో రెండు గంటల్లో మంత్రిగారు సపరివారంగా ఇక్కడి కొస్తున్నారే-ఏదో పెళ్ళికో, పేరంటానికో వచ్చినట్టు ఇప్పుడొస్తే ఇక్కడ నీ డ్యూటీ నేను చేయాలా? అవును మరి! నువ్వు ఆఫీసరువీ, నేను ఆర్రైగాణ్ణీ!..." అంటూ సుప్రభాతం చదువుతోంది సాలీడు.

"నేను తెల్లారే ఇక్కడికి వచ్చాను సార్!" అబద్ధమాడేను. 'ప్రాణమాన విత్త భంగమందు..." బొంకవచ్చునని తిక్కన సోమయాజుల వారు- అబద్ధాలు ఎపుడెపుడు ఆడాలో చక్కగా లిస్టు ఇచ్చేరు తెలుగువాళ్ళకి. అందుకే యాంత్రికంగానయినా అంత చక్కటి అబద్ధం ఆడగలిగేను.

అయినా అంత తేలిగ్గా నమ్మేస్తే సాలీడు ఆఫీసరెలా అవుతాడు?

"మరి ఇక్కడ ఎందుకు లేవు ఇందాక?" అంటూ ఆరాతీయడం ప్రారంభించింది సాలీడు.

నేనేం తక్కువ తిన్నానా! "రైల్వే గెస్టుహౌస్‌లో కూడా మంత్రిగారి పరివారానికి అరేంజ్‌మెంట్సు ఉన్నాయికద సార్! అక్కడికి వెళ్ళాను. ఇక్కడ వంటావార్పూ రెడీ చేయమనీ తెల్లారే చెప్పి వెళ్ళి, మళ్ళీ ఇప్పుడొస్తున్నాను సార్!" అన్నాను తడబడకుండా.

సాలీడు మరేం మాట్లాడలేదు. సడన్‌గా ముఖకవళికల్ని మార్చేసి కళ్ళు చిట్లిస్తూ - "ముందు పని చూసుకో పోరా! ఎందుకలా నిలుచున్నావ్?" అంటూ ఉంటే నాకు దిమ్మ తిరిగిపోయింది.

ఎంతకోపమొస్తే మటుకూ నన్నీ సాలీడు 'రా' అంటూ సంబోధిస్తుందా? మరెప్పుడయినా అయుంటే ఆ సాలీడుని ఎంతవైవిధ్యంగా హత్య చేద్దామా- అని ఆలోచించేవాడినే -

అయితే-

సాలీడు దృష్టి నామీద కాదనీ, నా వెనకాల ఒక జీవి ఉన్నదనీ, దానిపైనే సదరుదృష్టి కేంద్రీకృతమై ఉందని గ్రహించేక మనసు నెమ్మదించిన వాడినై తలతిప్పి చూసేను. ఆజీవి ఎవరో కాదు- ఇందాకటి తలారి ఓబుళేసు ఉరఫ్ కీటకం.

"దే...దేవరా! నీళ్ళు తెమ్మంటిరి కద దేవరా! తె...తెచ్చినాను దేవరా!" గాజుగ్లాసుతో సవినయంగా మనవి చేసుకుంది కీటకం.

"నీళ్ళా? మరి ఆ కూత ముందుగా కూయలేకపోయేవా? అట్లా నిట్రాయిలా నిలుచుంటే నా కెట్లా అర్థమౌతుంది? " అంటూ కీటకం చేతుల్లోంచి వినురుగా లాక్కుని గుటగుటా తాగేసి ఖాళీగ్లాసుని ఇచ్చేనన్నా-" ముందు వెళ్ళు ఇక్కణ్ణించి! వని చూసుకో...ఆ షామియానా సరిగ్గా వేయించు!" అంటూ గదిమింది సాలీడు. "బతికియుండిన సుఖములు బడయవచ్చు!" అనుకుందేమో కీటకం - ఉరుకుల పరుగుల మీద చల్లగా జారుకుంది.

"ఇద్దో రాజేష్! ఇటు చూడూ...మంత్రిగారి పిఏ నుంచీ ఇంతకు ముందే ఫోను వచ్చింది. మంత్రిగారి వియ్యంకుడు కూడా వస్తున్నాట్ట-ఆయనకి మటన్ కరీలోకి అలచంద వడలు ఉండి తీరాలట! ఊ...ఆ తర్వాత పి.ఏ.కి లివర్‌ఫ్రైలోకి చపాతీలే కావాలట! ఇక మంత్రిగారి భార్య...ఛ ఛ...సతీమణి గారికి చేపలకూరలోకి జొన్న రొట్టెలే ఉండాలట! ఆవిడగారికి జొన్నరొట్టెలంటే ప్రాణమట! ఏం చేస్తావో ఏమో మరి! నాకు తెలీదు...అందరికీ అన్నీ అయిటమ్స్ ఉండితీరాలి! ఎవరికీ ఏవీ తక్కువ కాకూడదు!" అంటూ వరండాలోకి వెళ్ళి టెలిఫోన్ ఉన్న టేబులు వద్ద కుర్చీలో కూచుంది సాలీడు.

నాకు అరికాలినుంచీ నడినెత్తి వరకూ ఏకబిగిన మండింది. ఇన్ని గొంతెమ్మకోరికలు కోరితే ఎలా? ఏదో అలచందవడల్ని ఏ కొట్టం హోటలోంచో ఇరవయి రూపాయలవి తెప్పించవచ్చు. ఇక లివర్‌ఫ్రయ్యీ, చేవలకూరా కాకా హోటల్నించీ ఎంతో ఒకింత తెప్పించవచ్చు. ఈ జొన్నెరొట్టెల్ని ఎక్కడినించీ తెప్పించడం! ఈ డిపార్టుమెంటులో చేరకముందే మలయాళమంత్రాలేవో నేర్చుకుని ఉంటే బావుణ్ను! 'హాం ఫట్' అంటూ కోరినదల్లా గాల్లోంచి సృష్టించి ఉందును. దరిద్రపు చదువు-తెలుగు ఎం.ఏ., చదువుకున్నాను ఎందుకూ? అని చింతిస్తూ తలారి ఓబుళేసుని కేకేసి పిలిచి "నువ్వు అర్జెంటుగా మీ ఇంటికెళ్ళి ఐదో, ఆరో జొన్న రొట్టెల్చుల్ని చేయించి తీసుకురావాలి" అని చెప్పేను. వాడు తలగోక్కుంటూ కదల్లేదు. తన పెళ్ళాం పుట్టింటికెళ్ళిందని చెప్పాడు. మరి తరుణోపాయం ఏమిటీ!" 'సరే, చద్ది జొన్న రొట్టెలున్నాయా? పోనీ!' అన్నాను. ఉన్నాయన్నాడు. 'మరింకేం! వాటినే పొయ్యి మీద వేడిచేసి పట్రా!' అని చెప్పేసి, ఇంకా తేవాల్సిన ఐటెమ్స్‌కి డబ్బులిచ్చి పంపేను.

**  **

మరో అరగంటలో మంత్రిగారొస్తున్నట్టు ఫోన్‌లో సమాచారం అందింది. మా వినుగురాముడు ఉరఫ్ సాలీడు అలియాస్ ఆఫీసరు నిప్పుల మీద మయసభ సీను ఏకపాత్రాభినయాన్ని కొనసాగిస్తున్నాడు - గదిలో. తనలోని టెన్షన్నంతా నాలోకి ఇంజెక్ట్ చేయడమే మా వినుగురాముడిలోని గొప్ప కళానైపుణ్యం! (దీన్ని అరవై అయిదో కళగా ఇవ్వటికైనా ఆంధ్రదేశంలోని విశ్వవిద్యాలయాలు గుర్తిస్తే బావుణ్ను!)

ఉన్నట్టుండి కాంపౌండు బయట నినాదాల హోరుతో నిండిపోయింది. ఏం ప్రమాదం ముంచుకొచ్చిందా అని చూద్దుము కదా! దాదాపు రెండొందలమంది గుంపుగా పోగయి ఉన్నారు. వాళ్ళ చేతుల్లో స్లోగన్స్‌తో నిండివున్న అట్టలు ఉన్నాయి!

"ఎస్ఐ పాపారావు జిందాబాద్!"

"అధికారపార్టీ జులుం నశించాలీ!"

"అఖిలపక్షం వర్ధిల్లాలీ!"

"ఎస్ఐ పాపారావుని తిరిగీ ఈ ఊరికి బదిలీ చేయాలీ!"

**ఒరే... వీడెవడ్రా- సందేహాల్రావు! ఎక్కడ దొరికావురా నాకు! తెల్లదొరలు ఇంకెక్కడున్నార్రా వెధవా? 1947 ఆగస్టు 15 కు ఆ తెల్లదొరలు వెళ్ళి పోయారు కదరా! వాళ్ళు పోతూ పోతూ మన నల్ల దొరలకి అధికారం అప్పగించి వెళ్ళారు! వాళ్ళ రాజ్యాంగాన్నీ ఎంతో వినయ విధేయతలతో మన దేశం స్వంతం చేసుకుని నెత్తిమీద పెట్టేసుకుందా? అయితే మడిపార్టుమెంటు మాత్రం ఇంగ్లీషుతో పాటూ వాళ్ళు నేర్పిన కట్టుబానిస లక్షణాన్ని కూడా తన స్వంతం చేసుకుంది! అందుకే నోయ్!పై అధికారులంతామాకు దొరలే తెలుసా?"**

"వద్దురా!వద్దురా! అధికార పార్టీ జులుం వద్దురా!"

"ముద్దురా! ముద్దురా! ఎస్ ఐ పాపారావే ముద్దురా!"

"హద్దురా! హద్దురా! అధికారపార్టీ అవినీతికిదే హద్దురా!"

ఇలా సాగుతున్నాయి నినాదాలు!

మా 'వినుగురాముడు' మయసభ సీనుచాలించి వచ్చేడు. "ఏంటండీ? ఆగలాటా ఏంటీ? మ్యానర్ లెస్ బ్రూట్స్! ఇంకాసేపట్లో మంత్రిగారొస్తున్నారు- ఇలా గలాటా చేయడం ఏమన్నా బావుందా? వాళ్ళెందుకట్లా చెవికోసిన మేకల్లా అరుస్తున్నారో వెళ్ళి కనుక్కుని రా పో!" అంటూ హుకూం జారీ చేసేసి, మళ్ళీ నిప్పుల మీద మయసభ ప్రాక్టీసు చేయడానికేమో గదిలో కెళ్ళేడు.

అధికారపార్టీ 'ఎమ్మెల్యే' బంధువుని ఎస్ఐ పాపారావు నెలరోజుల క్రితం మట్కా కంపెనీ నడుపుతున్నందుకు బాగా తన్ని కేసు పెట్టాడట. దాంతో ఎమ్మెల్యేగారికి కోపం వచ్చీ తన పలుకుబడితో ఎక్కడో దూరప్రాంతాలకి ఎస్ఐ పాపారావుని బదిలీ చేయించాడట. అందువల్ల తక్కిన రాజకీయపార్టీలన్నీ 'అఖిలపక్షం'గా తయారయి మంత్రిగారి ఎదుట తమ నిరసన తెలపాలని వచ్చేయిుట!

ఆ విషయమే వినుగురాముడికి తెలియజేసేను.

"ఎక్కడన్నా ఎస్ఐలు ట్రాన్స్‌ఫరయితే నినాదాలు చేస్తారేమయ్యా! ఏ ఎస్ఐ అయినా తన్నడం, కేసు పెట్టడమేగా చేసేది! ఏరాయి అయితేనేం వళ్ళు ఊడగొట్టుకోడానికి? ఈ కొత్త ఎస్ఐ కూడా తంతాడు, కేసులు పెడతాడు ట్రాన్స్‌ఫరవుతాడు. ఈ మాత్రానికే నిరసనలు తెలిపేదేనా! ఎప్పుడన్నా మంత్రిగారు రానీ ఇదే తలనొప్పండీ , నినాదాలు చేయడం,! నీరసనలు తెలు పడం! వీల్నినీ ఆ భగవంతుడు కూడా బాగు చేయలేడు.!" అంటూ ఆ అఖిల పక్షం. నిరనకు నేనే బాద్యుడినైనట్టు మండి పడ్డాడు. వినుగురాముడు. నిలువు గుడ్లేసుకుని వింటున్నాను .

" మంంత్రి గారొచ్చాకనే అరవమని చెప్పవయ్యా! ఇదేం గోలండీ కాకి గోల! ఛఛఛఛఛ .. నా చేతకాదురా భగవంతుడా!" అంటూ ఆపసోపాలు పడుతున్నాడు వినుగురాముడు

బంగళాకి ఫోన్ మీద ఫోన్‌లు వస్తున్నాయి.

' మంత్రిగారు ఎప్పుడొస్తున్నారు? ఎన్నిగంటలకి? ఎన్ని నిమిషాలకి? మ ంత్రిగారు ముందు ఆస్పత్రి ప్రారంభోత్సవం చేస్తారా? లేక మీటింగులో పాల్గొంటారా? ' అంటూ....

వినుగురాముడు మొహాన్ని ధుమ ధుమ లాడిస్తూనే సమాధానాలు చెబుతున్నాడు.

మంత్రిగారు రావల్సిన సమయం ఆసన్నమైంది.

'టావ్లఎన జీవురెడీ అయ్యిందో?' అనడిగేడు వినుగురాముడు నన్ను.

అయ్యిందని తెలిపాను.

బయట కారు శబ్దం అవుతున్నట్టే. అఖిల పక్షం వాళ్ళు నినాదాలు పెద్దపెట్టునా చేయడం మొదలు పెట్టేరు!

కొంవదీసి మంత్రిగారి కారేమోనని దడదడ లాడుతోన్న గుండెలతో వరండాలోకి వచ్చేను. తీరా చూస్తే అది దొరకారు!

'దొరా! తెల్లదొరా?!?' అడిగాడు చలవతిగాడు. రాజేష్‌గాడి కథనానికి అడ్డుతగులుతూ.

ఒరే... వీడెవడ్రా- సందేహాల్రావు! ఎక్కడ దొరికావురా నాకు! తెల్లదొరలు ఇంకెక్కడున్నార్రా వెధవా? 1947 ఆగస్టు 15 కు ఆ తెల్లదొరలు వెళ్ళి పోయారు కదరా! వాళ్ళు పోతూ పోతూ మన నల్ల దొరలకి అధికారం అప్పగించి వెళ్ళారు! వాళ్ళ రాజ్యాంగాన్నీ ఎంతో వినయ విధేయతలతో మన దేశం స్వంతం చేసుకుని నెత్తిమీద పెట్టేసుకుందా? అయితే మడిపార్టుమెంటు మాత్రం ఇంగ్లీషుతో పాటూ వాళ్ళు నేర్పిన కట్టుబానిస లక్షణాన్ని కూడా తన స్వంతం చేసుకుంది! అందుకే నోయ్!పై అధికారులంతామాకు దొరలే తెలుసా?" అన్నాడు రాజేష్‌గాడు.

" ఆఁ ఎంత వరకూ చెప్పేనూ... ఊఁ తిరగారు కారులోంచి దిగేరు.బంగళాలో మేము నిన్నటి నుంచీ వెలగబెట్టిన కార్యాల్నీ , వంటకాల్నీ పర్యవేక్షించేరు. అన్ని సవ్యంగా ఉన్నట్టు తృప్తి చెందేరు." వెరీగూడ్... చాలా బావున్నాయి. ఏర్పాట్లన్నీ..." అని దొర అంటున్నటే ఫోన్ మ్రోగడం ప్రారంభించింది. దొరగారే ఫోన్ ఎత్తేరు.

దొరగారు సిగరెట్టు కాలుస్తూ తాపీగా ఫోన్లఓ. ఊహూఁ- అలాగా ... సర్సరే.. ఓకే... ఇట్సాల్ రైట్ ! ' అంటూ తెలిగింగ్లీషుల్లో పొడి పొడి మాటలతో సమాధానాలు ఇస్తూ ఉన్నారు.

(మిగతా 32వ పేజీలో)

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తిరుగుబాటు

## ఫ్లాష్ బాక్

తెలుగు జాతి చరిత్రలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఒక లెజెండ్, దాదాపు నూట యాభై ఏళ్ల కిందట ఆయన బ్రిటీష్ పాలకులపై లేవదీసిన పితూరీ, చేసిన సాహసాలను జనం ఇప్పటికీ వీరగాధలుగా పాడుకుంటున్నారు. నరసింహారెడ్డి 1846లో కర్నూలు ప్రాంతంలోని కొందరు కొండ జాతివాళ్లను, కట్టుబడి బంట్రోతులను సైన్యంగా సమకూర్చుకొని ప్రభుత్వం మీద తిరగబడి, ఆరు నెలల పాటు ఆనాటి బ్రిటీష్ అధికారుల గుండెల్లో నిద్రబోయాడు. ఆయన్ను1847 ఫిబ్రవరిలో ప్రభుత్వం ఉరితీసింది.

నరసింహారెడ్డి ఇంటిపేరు మజ్జారి. తండ్రి పెద్ద మల్లారెడ్డి. ఉయ్యాలవాడ పాళయగారు. బ్రిటీష్ ప్రభుత్వం కర్నూలు జిల్లా కోయిలకుంట్ల తాలూకాను స్వాధీనం చేసుకొన్నప్పుడు అందులోని ఉయ్యాలవాడను కూడా కలుపుకొని, పెద్ద మల్లారెడ్డికి నెలకు 70రూ పెన్షన్ మంజూరు చేసింది. అందులో అన్నల భాగాలు పోగా నరసింహారెడ్డికి రూ 11లు వచ్చేవి. ఏటా 30 వేల రూపాయలు ఆదాయం వచ్చే జాగీరును కొల్లగొట్టి బిచ్చం పెట్టినట్లు పెన్షన్ ఇస్తున్న బ్రిటీష్ సర్కార్‌మీద నరసింహారెడ్డి ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నాయి. మొట్టమొదటి సారిగా 1846 జులై 7,8 తేదీల్లో చాగలమర్రి తాలూకా మనవరం గ్రామం మీద దండెత్తి కొల్లగొట్టాడు. అక్కడ నరసింహారెడ్డిని సైన్యాన్ని పోలీసులు ఎదుర్కొన్నారు.

ఆ ఘర్షణలో ఒక హెడ్ డఫేదారు,మరో తొమ్మిది మంది పోలీసులు (బంట్రోతులు) నరసింహారెడ్డి సేన చంపి, వాళ్లవద్ద ఉన్న ఆధారాలను స్వాధీనం చేసుకొంది. తరువాత రెండు రోజుల్లో - జులై 10వ తేదీ- నరసింహారెడ్డి సైన్యం కోయిలకుంట్ల ప్రభుత్వ ఖజానాపై దాడి చేసి అందులో ఉన్న రూ.805లు దోచుకుపోతూ, అడ్డగించిన పోలీసులను చితకబాదింది. అందులో ఒక డఫేదారు, ఐదు మంది పోలీసులు మరణించారు. డఫేదారు ట్రెజరీ యింటి కప్పు మీద ఎక్కి కాల్పులు జరుపుతుంటే, నరసింహా రెడ్డి ఒకే ఒక్క తుపాకి గుండుతో అతన్ని చంపేశాడు. తరువాత జమ్మలమడుగు ట్రెజరీని దోచుకోడానికి పథకం వేశారుగానీ, మిలిటరీ పటాలాలు తిగుతున్నాయని తెలిసి ఆ ప్రయత్నం విరమించుకొన్నారు.

1846 జులై 23వ తేదీ లెఫ్టినెంట్ వాట్‌సన్ నాయకత్వంలో వస్తున్న మిలటరీ పటాలాన్ని నరసింహారెడ్డి సైన్యం గిద్దలూరు వద్ద ఎదుర్కొని హోరా హోరీ పోరాటం సాగించింది. మిలటరీ వాళ్లు వందమందికి పైగా లేరు; నరసింహారెడ్డి సైన్యంలో దాదాపు ఐదు వేల మంది ఉన్నారు. ఐదు గంటల సేపు పోరు సాగింది. బ్రిటీష్ మిలిటరీ ఒకపాడుబడిన కోటలో చేరి చాకచక్యంగా యుద్ధం చేసి నరసింహారెడ్డి సైన్యంలో దాదాపు 200 మందిని కాల్చి చంపింది. మిలటరీలో నలుగురు సిపాయిలు చనిపోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మర్నాడు 24వ తేదీ ముండ్లపాడులో మళ్లీ పోరాటం. ఇందులో నరసింహారెడ్డి మనుషులు 15 మంది చనిపోగా, మరో 10 మంది మిలటరీకి పట్టుబడ్డారు. మిలటరీకి చెందిన ఒక సిపాయితో పాటు కంభం తాసిల్దారును కూడా నరసింహారెడ్డి సైన్యం కాల్చి చంపింది. ప్రభుత్వ సైన్యం తక్కువే అయినా అందరూ ఆయుధాలు పట్టడంలో, యుద్ధంలో శిక్షణవున్నవారు. నరసింహారెడ్డి మనుషులకు అలాంటి శిక్షణ లేదుగానీ, కొండకోనల్లో కంటికి అందకుండా తప్పించుకుపోగల నేర్పు ఉన్న వాళ్లు. ఐనా కొందరిని బ్రిటీష్ సైన్యం పట్టుకొని నానా హింసలు పెట్టి నరసింహారెడ్డి సమాచారం రాబట్టింది.

నరసింహారెడ్డి కుటుంబసభ్యుల్ని(ముగ్గురు భార్యలు, తల్లి, కొడుకులు, కుమార్తె) పట్టుకొని నిర్బంధంలో పెట్టారు. నరసింహారెడ్డి ఆచూకీ తేలలేదు. హైదరాబాద్ పారిపోయి జనాన్ని సమీకరిస్తున్నాడని పుకారు పుట్టింది. నరసింహారెడ్డిని పట్టించిన వారికి ప్రభుత్వం వెయ్యిరూపాయలు బహుమానం ప్రకటించింది. కొన్నాళ్లకు బహుమానం రెండువేలకు పెంచింది. పోలీసులు ఎడతెరిపిలేకుండా గాలించారు.

చివరికి 1846 అక్టోబరు ఆరోతేదీన ఎర్రమల-నల్లమల కొండల మధ్య పెరసోనుల కొండల్లోని జగన్నాధాలయంలో నరసింహారెడ్డి తలదాచుకున్నాడని తెలిసిన కలెక్టర్ కాక్రేన్ సైన్యంతో ఆప్రాంతాన్ని చుట్టుముట్టాడు. జగన్నాధాలయం మీద అన్నివైపుల నుంచీ కాల్పులు సాధించారు.నరసింహారెడ్డి సైన్యానికి ఎటూ తప్పించుకుపోవడానికి వీలులేకపోయింది. 40-50 మంది దాకా చనిపోయారు. 90 మంది పట్టుబడ్డారు. మరో వందమంది గాయపడ్డారు. నరసింహారెడ్డి కాలికి గుండుదెబ్బతగిలింది. తప్పించుకుపోయేందుకు అవకాశం లేక బ్రిటీష్ ప్రభుత్వానికి లొంగిపోయాడు. ప్రభుత్వం 901 మంది మీద కేసు పెట్టింది. 412 మంది మీద కేసు తోసేశారు. 273 మందిని పూచీ మీద వదిలి పెట్టారు. 112 మందికి కఠిన శిక్షలు పడ్డాయి. కొందరి ద్వీపాంతర వాసశిక్షపడింది. నరసింహారెడ్డికి ఉరిశిక్ష విధించారు.

1847 ఫిబ్రవరి 22వ తేదీ సోమవారం ఉదయం7 గంటలకు కలెక్టర్ కాక్రేన్ సమక్షంలో కోయిలకుంట్ల టౌన్‌లో, దాదాపు రెండు వేలమంది జనం చూస్తుండగా నరసింహారెడ్డిని ఉరితీశారు. ఉరితీయడంతో తెల్లవాడి కసితీరలేదు. నరసింహారెడ్డి శిరస్సును కోట బురుజుకు దాదాపు 30ఏళ్లదాకా వేలాడదీశారు. అందువల్ల ప్రజలు భయపడి దాసోహమనుకుంటారనుకున్నారేగానీ, నరసింహారెడ్డి వీరగాధకు అది ప్రత్యక్ష సాక్షిగా నిలిచిపోతుందని గ్రహించిఉండరు.

-గో

## మంత్రి వెడలె....

(29వ పేజీ తరువాయి)

దొరగారు ఫోన్ పెట్టేసేరు వారు ఏం చెబుతారా?

ఎపుడెపుడు ఆ చెప్పిందాన్ని శిరసావహించడమా అని ఆత్రంగా ఎదురు చూస్తున్నాడు విసుగు రాముడు అతి వినయంగా.

"మిస్టర్ ఎమ్మార్వో!' నెమ్మదిగా అన్నారు దొరగారు.

'సర్ ... చిత్తం సర్!'

విసుగు రాముడికి రెండు మొహాలుంటాయంటే ఎవరికీ నమ్మబుద్ధి కాదుకానీ.... దొరముందు చూడాలి. ఆ రెండో మొహాన్ని.... బానినలక్షనాన్ని వుణికి పుచ్చుకుని ఉన్న ఆ ముఖకవళికలూ, ఆయన నిలుచున్న తీరూ , కనువిందుగా ఉంటుంది నాకైతే.

దొరగారు సిగరెటు దమ్ములాగి పొగని మాట్లాడుతూ వదులుతున్నారు-" మంత్రిగారు రావడం లేదండీ! ఉభయ గోదావరి జిల్లాల్లో తుఫాను వల్ల దెబ్బ తిన్న ప్రాంతాల్ని చూడ్డానికి వెల్తున్నారట... సో, మంత్రిగారి ప్రోగ్రాం క్యాన్సిల్ అయినట్టే!' అన్నాడు హుందాగా-

'చిత్తం సార్!'

దొరగారు సిగరెట్టు తాగుతూ ఏదో యోచిన్తూ ఉండిపోయేరు.

" సార్! ఇంత కష్టపడీ నలభై వేల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన ఏర్పాట్లన్నీ వేస్టేనా' అంటూ సన్నగా గొణిగేను.

" చూడూ- మన డిపార్టుమెంటులో వేస్టంటూ ఏముందయ్యా! కాకుల్ని కొట్టీ గద్దలకేయడం మన నీతి.. ఆకలి దంచేస్తోంది ..... దొరగారికి డైనింగ్ హాల్లో వడ్డించండి! నాకు మాత్రం ఇక్కడికే తెమ్మని చెప్పు! ' అంటు గొణిగినట్టుగా విసుగురాముడు అన్నాడు. రెండు నిమిషాలు తరువాత దొరగారిక దగ్గరికి వెళ్ళి భోజనాల విషయం ఆయన చెవిలో వేసేరు. దొరగారు సంతోషంగా లేచేడు.

అందాకా ఎక్కడ ఉన్నారో మా ఆఫీసు స్టాఫంతా వచ్చి వాలేరు. భోజనానికి, దొరగారి సిబ్బంది కూడా భోజనానికి వచ్చేసింది. మంత్రిగారి సపరివారానికి , వండిన వంటలన్నీ అరగంటలో మాయమయి పోయేయి. కలికానికి కూడా ఏవంటా మిగల్లేదు.

"అదృష్టమంటే అట్లా- ఉండాల్రా! హాయిగా మీరయినా తిన్నారుగా!" అన్నాడు చలపతిగాడు.

" రేయ్ చలపతిగా! పూర్తిగా వినకుండా మాట్లాడేవంటే- పుత్తూరుకు వెళ్ళినా ఫలితం లేకుండా ఉండేట్టు నీ ఎముకల్ని విరిచేసే గల్ను! అసలు కథ అపుడు మొదలయిందిరా! మేమంతా తృప్తిగా తిని బ్రేవ్ మని త్రేంచనయినా లేదు.ఫోనొచ్చింది. ఏమనీ - మంత్రిగారు మనసు మార్చుకుని వచ్చేస్తున్నారు. మరో అరగంటలో బంగళాలో భోంచేసుకునీ ఆస్పత్రి కొత్త భవనాన్ని ప్రారంభించేకే ఉభయ గోదావరి జిల్లాల్ని చూడ్డానికి వెళ్తున్నారు.... అని ఇక అప్పుడు చూడూ మా తిప్పలు, ఆ దేవునికే తెలుసు! అంటూ రాజేష్‌గాడు మా వైపు చూశాడు.

రైలు బండి వస్తోందని ఎవరో చెబుతోంటే ముగ్గురం పైకి లేచేం....